


# సూర్య

www.suryaa.com

నల్గొండ యాదాద్రి సూర్యాపేట

మంగళవారం 20, మే 2025 పేజీలు - 8


## మైనార్టీ విద్యాసంస్థల్లో ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోండి



### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ జిల్లా బ్యూరో**

మైనార్టీ విద్యాసంస్థల్లో 5వ తరగతి నుండి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం వరకు ప్రవేశాని కై అర్హులైన విద్యార్థులు దగ్గర్లోని మైనార్టీ విద్యాసంస్థలలో సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. సోమవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మైనారిటీ విద్యాసంస్థలలో విద్యార్థుల ప్రవేశానికి అవగాహనకై రూపొందించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. జిల్లాలో 13 మైనార్టీ పాఠశాలలు, కళాశాలలు ఉన్నాయని, వీటిలో 5వ తరగతి నుండి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం వరకు ఒక్కో తరగతి లో సుమారు 60 వరకు ఖాళీలు ఉన్నాయని తెలిపారు. అర్హులైన విద్యార్థులతో ఈ ఖాళీ సీట్లను భర్తీ చేయడం జరుగుతుందశని, ప్రవేశ ప్రక్రియ ఇదివరకే పూర్తయినప్పటికీ, ఖాళీలు ఉన్నందున ముందుగా వచ్చిన వారికి ముందుగా సీట్లు ఇచ్చే పద్ధతిని పాటిస్తున్నట్లు తెలిపారు. ఈ మైనార్టీ విద్యాసంస్థలలో సీటు సాధించిన విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలను, ప్రత్యేకించి వసతి, భోజనం ఏర్పాటు చేయడం జరుగుతుందని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. జిల్లాలో (6) మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలు ఉండగా, వాటిలో మూడు బాలురకు, మూడు బాలికలకు ఉన్నాయని, ఆయా తరగతులలో ప్రవేశం కోసం విద్యార్థులు ఆధార్ కార్డ్,స్టడీ సర్టిఫికెట్, కండక్ట్ సర్టిఫికెట్,రికార్డ్ షీట్ లేదా టిసిని జత చేయాలని,అలాగే తల్లిదండ్రుల ఆదాయం, కులం ధ్రువపత్రాలు జత చేయాలని చెప్పారు. జూన్ 12 లోపు మైనారిటీ పాఠశాలల్లో ప్రవేశం పొందే విధంగా అవసరమైన

మిగతా 3లో

## మర్రిగూడ నూతన తహసిల్దారుగా జక్కర్తి శ్రీనివాస్




మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మర్రిగూడ నూతన తహసిల్దారుగా జక్కర్తి శ్రీనివాస్ సోమవారం రెవెన్యూ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు ఇక్కడ విధులు నిర్వర్తించిన బక్క శ్రీనివాస్ మహబూబ్ నగర్ జిల్లాకు వెళ్లారు. కాగా జక్కర్తి శ్రీనివాస్ 2008 నుండి 2016 వరకు మర్రిగూడ రెవెన్యూ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహించి డిప్యూటీ తాసిల్దార్ గా మునుగోడు కు వెళ్లారు. అక్కడనుండి దేవరకొండలో డిఏఓగా విధులు నిర్వహించి పదోన్నతి పై తాసిల్దారుగా మునుగోడుకు వెళ్లారు. అక్కడినుండి చిట్యాల, సూర్యాపేట జిల్లాలోని జార్జిరెడ్డిగూడెం మండలంలో తాసిల్దారుగా విధులు నిర్వర్తించారు. మర్రిగూడలో సీనియర్ అసిస్టెంట్‌గా సుదీర్ఘకాలం పనిచేసిన శ్రీనివాస్ తాసిల్దారుగా మండలానికి రావడం విశేషంగా చెప్పుకోవచ్చు. విషయం తెలుసుకున్న సీనియర్ పాత్రికేయులు సేవ్ తెలంగాణ ఎడిటర్ మహేశ్వరం సతీష్, పిఆర్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చెల్లం పాండురంగారావు శాలువాతో ఆయనను ఘనంగా సన్మానించారు. ఆయా పార్టీలకు చెందిన నాయకులు వివిధ సంఘాల సభ్యులు జక్కర్తి శ్రీనివాస్ నీ శాలువాతో స్వాగతం పలికారు.

## రెండు బంగారు వడ్డానములు బహుకరణ

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానమునకు ఆకుల అనీల్ కుమార్, హైమావతి దంపతులు వరంగల్ వాస్తవ్యులు సోమవారం శ్రీ స్వామి వారికి రూ 17. లక్షల విలువ గల హారము అమ్మవారలకు ఒక్కొక్కటి రూ.6.5 లక్షల చొప్పున రెండు బంగారు వడ్డానములు రూ 13 లక్షల గలవి మొత్తముగా సుమారు 30 లక్షల విలువ గల ఆభరణములు విరాళముగా సమర్పించినారు.





## ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి



### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సోమవారం సుమారు (97) మంది ఫిర్యాదుదారులు వారి పిర్యాదులను సమర్పించగా, అందులో జిల్లా అధికారులకు సంబంధించి (44), రెవెన్యూ అంశాలకు సంబంధించి (53) ఫిర్యాదులు వచ్చాయి. ముఖ్యంగా ఈ ఫిర్యాదులలో ఎప్పటిలాగే వ్యక్తిగత అంశాలకు సంబంధించినవి ఎక్కువగా ఉండగా, ఉద్యోగం, ఉపాధి, తదితర అంశాలు, భూములకు సంబంధించిన అంశాలపై ఫిర్యాదులు ఎక్కువగా వచ్చాయి. అయితే ఫిర్యాదుదారులు ప్రతి వారం పెరుగుతూ వస్తున్నందున జిల్లా అధికారులు ప్రత్యేకంగా ఈ అంశంపై శ్రద్ధ తీసుకోవాలని, ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని, ఆ వారంలో వచ్చిన ఫిర్యాదులు అదేవారం పరిష్కరించేందుకు కృషి చేస్తే ఫిర్యాదుల సంఖ్య తగ్గుతుందని, ఆ విధంగా కింది స్థాయిలో సైతం అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఫిర్యాదు పై తీసుకున్న చర్యలను ఫిర్యాదుదారుకు తెలియజేయాలని, ఒకవేళ ఫిర్యాదు పరిష్కారం కానట్లయితే ఎందుకు కాలేదో స్పష్టంగా తెలియజేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ కొన్ని ఫిర్యాదులను అక్కడే పరిష్కరించగా, మరికొన్నింటికీ ఎండార్స్మెంట్ ఇస్తూ సంబంధిత అధికారుల ద్వారా పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ వివిధ అంశాలపై జిల్లా అధికారులతో నిర్వహించిన సమ్మిళిత సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ ప్రధాన్యా పథకాల అమలులో నిర్లక్ష్యం లేకుండా నిర్దేశించిన సమయంలోగా లబ్ధిదారులకు అందించేలా చూడాలని కోరారు. భవిత కేంద్రాలలో సౌకర్యాలు, రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్లు,

మిగతా 3లో

సూర్య

20-05-2025 మంగళవారం

# టీబీ నిర్ధారణ పరీక్షలు టీబీ వ్యాధి పై అవగాహన సదస్సు



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : టీబి నిర్ధారణ పరీక్షలు టీబీ వ్యాధి పై అవగాహన సదస్సు మండల పరిధిలోని అనంతారం గ్రామములో మండల వైద్యాధికారి డాక్టర్ స్రవంతి ఆధ్వర్యంలో సోమవారం టీబీ నిర్ధారణ పరీక్షలు టీబి వ్యాధి పై అవగాహన సదస్సు నిర్వహించినారు. ఈ సందర్భంగా డాక్టర్ స్రవంతి మాట్లాడుతూ మండలమును టీబీ వ్యాధి లేని మండలంగా చేయడమే వైద్యాధికారుల ధ్యేయమని అనంతారం గ్రామంలో నిక్షయ శివిర్-2 క్యాంపు నిర్వహించి 45 మంది నుండి తెమడను తీసుకొని స్పుటము నమూనాలను సేకరించి సిబి నెట్ ల్యాబ్‌కు పంపడం జరిగిందన్నారు. వ్యాధిపై ల్యాబ్ పరీక్షల అనంతరం వ్యాధి నిర్ధారణ అయిన వారికి ప్రభుత్వము నుండి ఉచితంగా మందులు ఇవ్వబడుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్‌ఈఓలు భూతరాజు శ్రీనివాసులు, టి.చంద్రశేఖర్ రాజు, ఎమ్‌పిహెచ్‌ఎస్ భూతరాజు సైదులు, ఏఎన్‌ఎంలు టి.దుర్గ, జే.నాగలక్ష్మీ, ఎంపిహెచ్‌ఏలు ఎం.రమేష్, పి.మధు, ఎల్.టి.లింగాల రాజు, ఎస్‌టిఎస్ ఫ్రీన్సి, ఎస్‌టిఎల్‌ఎస్ ఎం వెంకన్న, ఏ ఎస్ హెచ్ ఏ లు ఎం.సబితా, ఎస్ కె. జహంగీర్ బేగం, పి. రాధ, ఏ.లలిత గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత

### మాజీ ఎమ్మెల్యే కిషోర్ కుమార్



నూతనకల్, మేజర్‌న్యూస్ : ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని తాళ్లసింగారం గ్రామంలో జరుగుతున్న చౌడమ్మ జాతరకు హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి భావాలు కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిల్ గౌడ్, నాయకులు నర్సింగ్ నాయక్, చూడి లింగారెడ్డి, సురేందర్ నాయక్, తాడూరు సైదులు, కొచ్చర్ల బాబు తదితరులు ఉన్నారు.

# ప్రముఖ కవి సర్దార్ బహదూర్ సింగ్‌కు గౌరవ డాక్టరేట్



చిట్యాల, మేజర్‌న్యూస్ : ఫ్రెండ్షిప్ మినిస్ట్రీస్ హైద్రాబాద్ తెలంగాణ సంస్థ ద్వారా ఆధ్యాత్మిక, సాంఘిక, సాహిత్య రంగాల్లో చేసిన కృషికి చిట్యాల పట్టణానికి చెందిన సర్దార్ బహదూర్‌సింగ్ సిక్లీగర్‌కు సోమవారం గౌరవ డాక్టరేట్ అవార్డు ప్రకటించారు. జూన్ తొమ్మిదవ తేదిన రవీంద్ర భారతిలో ఈ అవార్డు ప్రధాన ఉత్సవం జరుగుతుందని నిర్వాహకులు ఆలూరి విల్సన్ తెలిపారు. ఈ సందర్భంగా బహదూర్ సింగ్ మాట్లాడుతూ అవార్డు అందిస్తున్న యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

# క్రీడ టోర్నమెంట్ వాల్ పోస్టర్ విడుదల




చిట్యాల, మేజర్‌న్యూస్ : నకిరేకల్ నియోజకవర్గ శాసనసభ్యులు వేముల వీరేశం జన్మదిన సందర్భంగా ఉమ్మడి జిల్లాస్థాయి క్రీడా పోటీలు నకిరేకల్ పట్టణంలో ఈనెల 20న ప్రారంభం కానున్న సందర్భంగా టోర్నమెంట్ వాల్ పోస్టర్లను చిట్యాల పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో సోమవారం ఆవిష్కరించిన వెలిమినేడు పిఏసిఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ టోర్నమెంట్‌కు ఉమ్మడి జిల్లాలోని అన్ని గ్రామాల క్రీడాకారులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు దామనూరి పృథ్వీ, జిల్లా యువజన నాయకులు అద్దెల సుధీర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు వినయ్, అరూరి శివ, గోలి అరవింద్, పానుగుల్ల సురేష్, అద్దెల సుమన్ రెడ్డి, రాజు, మనోజ్, శివశంకర్ పాల్గొన్నారు.

# డివైఎఫ్ఐ పట్టణ నూతన కమిటీ ఎన్నిక

### - పట్టణ ప్రధాన కార్యదర్శిగా మీసాల వీరబాబు, అధ్యక్షుడిగా ఇందిరాల నరేష్ ఏకగ్రీవంగా ఎన్నిక



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో అమరవీరుల భవనం నందు సోమవారం భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) 18వ పట్టణ మహాసభ నిర్వహించారు. మహాసభకు ముఖ్య అతిధిగా హజరైన డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బోయిళ్ల నవీన్ మాట్లాడుతూ విద్య,వైద్యం గురించి స్థానికంగా ఉన్న ప్రై వేట్ హాస్పటల్ నందు రక్త పరీక్షలు,ఓపి పేరిట అధిక ఫీజులు వసూలు చేస్తూ, ప్రై వేట్ పాఠశాలలో అధికంగా ఫీజులు చేస్తున్నారన్న అంశంపై ఫిర్యాదులు అందుతున్నాయి అన్నారు. ప్రభుత్వ నిబంధనలకు ఎవరైన వ్యతిరేకంగా అధిక ఫీజులు వసూలు చేసు వారిపై కఠిన చర్యలు తీసుకునే విధంగా పోరాటం చేయాలన్నారు. ప్రతి పాఠశాలలో ప్లేగ్రౌండ్ ఏర్పాటు ఉండాలని, నోట్ పుస్తకాలు అమ్మకూడదని, స్కూల్ బస్సులు ఫిట్‌నెస్ కలిగి ఉండాలన్నారు. అనంతరం డివైఎఫ్ఐ 18వ పట్టణ మహాసభలో భాగంగా నూతన పట్టణ కమిటీని 15 మందితో ఎన్నుకోవడం జరిగింది. డివైఎఫ్ఐ పట్టణ ప్రధాన కార్యదర్శిగా మీసాల వీరబాబు, అధ్యక్షునిగా ఇందిరాల నరేష్, ఉపాధ్యక్షుడిగా రామాల అనిల్, సహాయ కార్యదర్శిగా గొబ్బి అబ్రహం, కోశాధికారిగా నక్కెనబోయిన శంకర్,డిఎఫ్ఐ పట్టణ కమిటీ సభ్యులు పాలపాటి నరసింహారావు, ఇందిరాల శివ, ఇందిరాల ప్రేమ్‌కుమార్, గూడెపు వీరేష్, నర్సింగ్ వంశీ, దుగ్గి రేణుక,తురక వినయ్, ఉపతల రాము, ఇంటి మహేష్‌లను ఎన్నుకోవడం జరిగింది. కార్యక్రమంలో పల్లె వెంకటరెడ్డి, దుగ్గి బ్రహ్మం, శీలం శ్రీను, రేపాకుల మురళీ పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్‌ను సస్పెండ్ చేయాలి



మిర్యాలగూడటౌన్,మేజర్‌న్యూస్ః పట్టణంలో అక్రమ కట్టడాలను ప్రోత్సహిస్తూ ప్రతి పనికి ఒక రేటు నిర్ణయించి యద్ధేచ్ఛగా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ సొంత జేబులో నింపుకుంటున్న మున్సిపల్ కమిషనర్‌పై చర్యలు తీసుకుని పట్టణ ప్రజలను కాపాడాలని సోమవారం బిజెపి నాయకులు సబ్‌కలెక్టర్ నారాయణ అమిత్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో పారిశుద్ధ్యం, దోమల నివారణ, మంచినీటి సమస్యయ, చెత్తబండ్ల వంటి సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే మాముళ్ల వసూల మత్తులో మున్సిపల్ కమిషనర్ ఉన్నారని వారన్నారు. కార్యక్ర మంలో బంటు గిరి, కొంగర వెంకటరమణ, మాల జాజిరెడ్డి, బంటు యాదగిరి పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేయాలి




బొమ్మలరామారం,మేజర్‌న్యూస్ : కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి బొలగాని సత్యనారాయణ అన్నారు. మండలకేంద్రంలో సిపిఐ కార్యాలయంలో ఎనగళ్ళ రాజప్ప సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడాలన్నారు. రాష్ట్రంలో ఇండ్లులేని పేదలకు ఇండ్లు మంజూరు చేయాలని, అర్హులైన లబ్ధిదారులకు రేషన్‌కార్డులని మంజూరు చేయాలని అన్నారు. పెండింగ్‌లో ఉన్న పెన్షన్‌లు ఇవ్వాలని, రోడ్లు వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి అన్నెమైన వెంకటేశం, రేపాక మీనయ్య, పల్లపు మల్లేష్, పద్దకొండ భారతమ్మ, ధీరావత్ విట్టల్ నాయక్ ఎడ్జెర్ల సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా జరిగిన శ్రీ స్వర్ణగిరీశుడి నిత్య కళ్యాణం

భువనగిరి, మేజర్‌న్యూస్ : ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి జన్మ నక్షత్రం అయినా శ్రావణ నక్షత్రం సందర్భంగా ఈ రోజు సాయంత్రం 6:30 కి స్వామివారి రథోత్సవ సేవ ఆదిమధ్యాంతరహితుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో రథం పై శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.

# ప్రమాదవశాత్తు బైకు అదుపుతప్పి యువకుడు మృతి



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని పొద్దుటూరు గ్రామంలో యువకుడు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది స్థానిక ఎస్సై వి యుగేందర్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం చిట్యాల మండలం ఎలిమినేడు గ్రామానికి చెందిన అంతటి అజయ్ కుమార్ 26 సంవత్సరాలు బంధువుల వివాహ వేడుకలు పాల్గొని వెళుతుండగా ప్రమాదవశాత్తు బైకు అదుపుతప్పి చెన్నూరు కెనాల్ కాలువలో పడి మృతి చెందాడు మృతుడి తండ్రి అంజయ్య ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని రామన్నపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు



నాగారం మేజర్ న్యూస్ ః రోడ్డు ప్రమాదంలో ఒక్కరికి గాయాలైన సంఘటన సూర్యాపేట జిల్లా నాగారం మండలం నాగారం బంగ్లా గ్రామ శివారులోని సూర్యాపేట-జనగాం జాతీయ 365బి రహదారిపై చోటు చేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేట జిల్లా ఆత్మకూరు మండలం ఇస్తలపురం గ్రామానికి చెందిన మున్న ప్రవీణ్ (తండ్రి సోమయ్య) సల్సర్ 125 బైక్‌పై తిరుమలగిరి వైపు వెళ్తూ అటువైపు వెళ్తున్న లారీని వెనక నుండి వేగంగా ఢీకొట్టడంతో ఎడమ కన్ను భాగంలో బలమైన గాయం కావడంతో నాగారం మండల పోలీసులు సంఘటన స్థలానికి చేరుకోని వివరాలు సేకరించి గాయపడిన వ్యక్తిని 108 అంబులెన్స్‌లో చికిత్స నిమిత్తం సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

# పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించిన కుందూరు వెంకట్ రెడ్డి

హాలియా, మేజర్‌న్యూస్ : అనుముల మండలం పరిధిలోని రామడుగు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త బొడ్డుపల్లి దుర్గయ్య ఈరోజు అనారోగ్యంతో మరణించడం జరిగింది. వారి నివాసంలో పార్థివ దేహాన్ని సందర్శించి,పూలమాలలు వేసి, నివాళులు అర్పించిన. కాంగ్రెస్ పార్టీ అనుముల మండల అధ్యక్షుడు కుందూరు వెంకట్ రెడ్డి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, నకరేకంటి సైదులు మాదిగ, ఓట్టికోటి శ్రీనివాస్, చలకాని శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రాపోలు రవితేజ జన్మదినం సందర్భంగా పండ్లు, పంపిణీ



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : గత కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఆలేరు పట్టణంలోని బీసీ కాలనీకి చెందిన రాపోలు రవితేజ జన్మదినం సందర్భంగా తల్లిదండ్రులు, రాపోలు ప్రకాష్, నిర్మల సోదరుడు ఆదిత్య, రవితేజ ఫ్రెండ్స్ సేవా గ్రూప్ ఆధ్వర్యంలో సోమవారం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. అనంతరం కొలనుపాకలోని గోశాలలో గోవులకు పశుగ్రాసం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాము, నవీన్, హరీష్, వినయ్, సంజయ్, అజయ్, లతీఫ్, నిఖిల్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఘాతంతో ఎద్దు మృతి



నూతనకల్, మేజర్‌న్యూస్ : విద్యుత్ ఘాతానికి గురై ఒక ఎద్దు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని తాళ్ల సింగారం గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు బాధిత రైతు జటంగి ముత్తిలింగం తెలిపిన వివరాల ప్రకారం తన ఎద్దు నేతమేయడానికి వెళ్లిన అక్కడ గల ట్రాన్స్‌ఫార్మర్‌కు తగిలి విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందినట్లు వారు తెలిపారు. 75 వేల రూపాయల ఆర్థిక నష్టం రైతుకు కలిగినట్లు వారు తెలిపారు. ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి రైతును ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

# మైనార్టీ విద్యాసంస్థల్లో ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోండి

(మొదటిపేజీ తరువాయి)

వారు దగ్గరలోని మైనార్టీ పాఠశాలను సంప్రదించాలన్నారు. ఇదివరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోనప్పటికి, సీట్లు ఉంటే ఇవ్వడం జరుగుతుందని, అందువల్ల దగ్గర్లో ఉన్న మైనార్టీ పాఠశాలలో లేదా మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలల రీజినల్ కో-ఆర్డినేటర్ సెల్ నెంబర్ 7331170877 ను సంప్రదించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి రెవెన్యూ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ రాజ్ కుమార్, ఇన్చార్జి డిఆర్ఓ వై.అశోక్ రెడ్డి, డిఆర్డిఏ శేఖర్ రెడ్డి, చండూర్ ఆర్డీవో శ్రీదేవి, మైనార్టీ విద్యాసంస్థల జిల్లా అధికారి విజయేందర్ రెడ్డి, ఆర్‌సిఓ విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి

(మొదటిపేజీ తరువాయి)

ధాన్యం కొనుగోలు, వేసవి తీవ్రత ఉన్నందున తాగునీరు, విద్యుత్తు, టిఎస్ఐ పాస్, టి ఫ్రైడ్ అంశాలపై సమీక్షించారు. భవిత కేంద్రాల ప్రతిపాదనలన్నిటిని వెంటనే సమర్పించాలన్నారు. ఇంచార్జ్ రెవెన్యూ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ రాజ్ కుమార్, డిఆర్‌డిఓ శేఖర్ రెడ్డి, ఇన్చార్జి డిఆర్ఓ వై.అశోక్ రెడ్డి, చండూరు ఆర్డీవో శ్రీదేవి, జిల్లా అధికారులు, తదితరులు ప్రజావాణి కార్యక్రమానికి హాజరై ఫిర్యాదులను స్వీకరించారు.

# టీయూడబ్ల్యూజే (హెచ్-143) మండల నూతన కమిటీ ఎన్నిక

## అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా బోయపల్లి రమేష్ గౌడ్, ఆడెపు పరమేశ్‌ల ఏకగ్రీవ ఎన్నిక



చండూరు, మేజర్‌న్యూస్ : టీయూడబ్ల్యూజే (హెచ్ - 143) సంఘం చండూరు మండల నూతన కమిటీని ఆ సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డు సతీష్ గౌడ్ అధ్యక్షతన చండూరు మండల కేంద్రంలోని స్థానిక సాయి దుర్గా కాంప్లెక్స్‌లో సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా బోయపల్లి రమేష్ గౌడ్, ప్రధానకార్యదర్శిగా ఆడెపు పరమేశ్, ఉపాధ్యక్షుడుగా చినపాక శ్రీనులను సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ యూనియన్ ఆదేశాల మేరకు జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. కాగా పూర్తి స్థాయి కమిటీని అతి త్వరలోనే ఏర్పాటు చేయడం జరుగుతుందని సంఘం నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డు సతీష్ గౌడ్ తెలిపారు. ఈ సమావేశంలో సీనియర్ జర్నలిస్ట్ తండు సాగర్ గౌడ్, వరికుప్పల సురేష్, కురుపాటి శ్రవణ్ కుమార్, పిట్టల రాంబాబు, కొత్త గంగాధర్ గౌడ్, వి.భగవంతం, వెంకన్న, కళ్ళెం సురేందర్ రెడ్డి, అబ్బనబోయిన రవి, గంజి రాము, ఇరిగి సుధాకర్, సంకబుడ్డి శంకర్, అన్నెపర్తి మల్లేష్, శేఖర్ గౌడ్, కల్లెట్ల శంకర్ పాల్గొన్నారు.

# మధుబాబుకు దళిత రత్న అవార్డు



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : పెన్‌పహాడ్ మండలంలోని ధూపహాడ్ గ్రామానికి చెందిన ఎడవెల్లి మధు బాబు దళిత హక్కులు, ఆత్మగౌరవం కోసం కొనసాగిస్తున్న పోరాటానికి గుర్తింపుగా దళిత రత్న అవార్డు అందుకున్నారు. ఎడవెల్లి మధు బాబు గత కొన్ని సంవత్సరాలుగా దళిత, బీసీ, ఎస్.సీ, ఎస్.టి, మైనార్టీ హక్కుల కోసం, అలాగే పేదల సంక్షేమం కోసం నిరంతర పోరాటం చేస్తున్నారు. ఆయన సేవలను, కృషిని గుర్తించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ అవార్డుతో సత్కరించింది. ఈ అవార్డును డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ ఇటుక రాజు సికింద్రాబాద్ పారడైజ్‌లోని క్లాసిక్ గార్డెన్‌లో ఎడవెల్లి మధు బాబుకు అందించారు. ఆ సందర్భంగా ఎడవెల్లి మధు బాబు మాట్లాడుతూ ఈ అవార్డు నా పట్ల మాత్రమే కాదు, ప్రతి పేద, మైనార్టీ, దళితుల హక్కుల కోసం పోరాడుతున్న ప్రతి ఒక్కరికీ గౌరవమని భావిస్తున్నాను రాబోయే రోజులలో మహనీయుల బాటలో నడుస్తూ ఇంకా ఎన్నో గొప్ప కార్యక్రమాలు ఉద్యమాలు చేస్తానని అన్నారు. ఎడవల్లి మధుబాబు పోరాటానికి ఒక గుర్తింపు అని పలువురు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# చండూరు నూతన పట్టణ కార్యవర్గం ఎన్నిక

చండూరు, మేజర్‌న్యూస్ : మున్సిపల్ శాఖ నూతన కమిటీలి సోమవారం బిజెపి పట్టణ అధ్యక్షులు పందుల సత్యం గౌడ్ ఆధ్వర్యంలో కమిటీ వేయడం జరిగింది. ఉపాధ్యక్షులుగా కోమటి ఓంకారం నేత, చెనగాని శేఖర్ గౌడ్, పల్లెగోని చంద్రమౌళి యాదవ్, పులకరం నాగరాజు ముదిరాజ్, ప్రధాన కార్యదర్శులుగా భూతరాజు స్వామి రజక, సోమ శంకర్ ముదిరాజ్, కార్యదర్శులుగా భూతరాజు వేణు రజక, తిరందాసు సుధాశ్రీను నేత, ఇరిగి లక్ష్మయ్య మాదిగ, దాసోజు ఉపేంద్ర చారి, కోశాధికారిగా మంచుకొండ సాగర్, కార్యవర్గ సభ్యులుగా వీరమళ్ళ రాంశెట్టి, తలారి మల్లిఖార్జున్, బిజిలి సాలమ్మ, కటకం ధనలక్ష్మి, ముష్టిపల్లి జీవన్, కారింగు రాజు, కళ్ళెం మహేందర్ రెడ్డి, గంట వెంకన్న, మర్రి నరేష్, దోటి లింగస్వామి ఈ సమావేశంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ, నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సభ్యులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

సూర్య



# మహాలింగేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి కృషి

## కళ్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే వీరేశం



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని ఒకటవ వార్డు శివనేని గూడెంలో మహాలింగేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం నిర్వహించిన స్వామి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవానికి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, అశేష జనవాహిని మధ్య అర్చకులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు తెచ్చిన తలంబ్రాలను సామి అమ్మవార్లకు అందజేసి భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ మహా లింగేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం తరపున తన వంతు కృషి చేస్తానని అన్నారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయాన్ని సందర్శించిన ఆయన కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. మొదట దేవస్థానం వచ్చిన ఆయనకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో తిరిగిన కల్యాణానికి వచ్చిన భక్తుల తోటి మాట్లాడి త్వరలోనే ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్ రెడ్డి, పోకల దేవదాస్, జడల చిన్న మల్లయ్య, కాటం వెంకటేశం మరియు ఆలయ కమిటీ సభ్యులు దాదే విఠల్ రెడ్డి, మల్లెబోయిన మల్లేష్, గంగాపురం లింగస్వామి, రేముడల నర్సింహ, చొప్పరి లింగస్వామి, ఉపేందర్ రెడ్డి, రేముడల ఉపేందర్, నోముల నరేందర్ పాల్గొన్నారు.

### టియుడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో

# ఘనంగా తిరంగా ర్యాలీ

## దేశ రక్షణలో ఆర్మీ చూపిన తెగువ అభినందనీయం : సీఐ కే.నాగరాజు

చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల పట్టణ కేంద్రంలో సోమవారం టీయూడబ్ల్యూజే (ఐజేయు) మండల కమిటీ ఆధ్వర్యంలో "తిరంగా ర్యాలీ" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నార్కట్‌పల్లి సిఐ కె.నాగరాజు హాజరై పహేల్గాం దాడి అనంతరం భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ పోరులో అమరుడైన వీర జవాన్ మురళి నాయక్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం తిరంగా ర్యాలీ కార్యక్రమాన్ని జండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, యువజన సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు హాజరై తమ సంఘీభావాన్ని తెలియజేశారు. జై భారత్-జై జవాన్ నినాదాలు చేసుకుంటూ ప్రతి ఒక్కరిలో జాతీయ భావాన్ని పెంపొందించేలా ముందుకు సాగింది. ఈ సందర్భంగా సిఐ నాగరాజు మాట్లాడుతూ దేశ రక్షణలో ఆర్మీ చూపిన తెగువ అభినందనీయమని ప్రతి ఒక్కరు ఒక సైనికుడిలా మారి దేశ సమగ్రతను, సమైక్యతను కాపాడేలా జాతీయ భావాన్ని చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా ఉపాధ్యక్షుడు ఏళ్ల బయన్న, జిల్లా సహాయ కార్యదర్శి పెద్ది నరేందర్, మండల అధ్యక్షుడు మెండే వెంకన్న, ప్రధాన కార్యదర్శి పోకల కరుణాకర్, కోశాధికారి చెరుపల్లి శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ కాటం వెంకటేశం, నాయకులు పోకల దేవదాస్, జిట్టా నగేష్, జడల ఆది మల్లయ్య, కనకదుర్గ ఆలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు, మాస శ్రీనివాస్, ఎస్.కె.షరీఫ్, గ్యార మారయ్య, జడల చిన్న మల్లయ్య, ఏళ్ల చంద్రశేఖర్ యాదవ్, పందిరి శ్రీనివాస్ పొన్నం లక్ష్మయ్య అవిశెట్టి శంకరయ్య, ఆగు అశోక్, తెరటిపల్లి హనుమంతు, వనమా వెంకటేశ్వర్లు, గ్యార శేఖర్ తదితరులు పాల్గొన్నారు.




### చిల్కాపురం గ్రామంలో

# ఇండ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి

- ప్రతి పేదవాడికి గూడు ఉండాలి అన్నదే కాంగ్రెస్ లక్ష్యం
- గజమాలతో ఘనంగా సన్మానించిన గ్రామ ప్రజలు





నాగార్జునసాగర్, మేజర్‌న్యూస్ : తిరుమలగిరిసాగర్ మండలంలో చిల్కాపురం గ్రామంలో నాగార్జునసాగర్ నియోజకవర్గ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి ఎమ్మెల్సీ శంకర్‌నాయక్ 130 మంది పేద కుటుంబాలకు ఇండ్ల స్థలాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జైవీర్ మాట్లాడుతూ పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని గత ప్రభుత్వం పేదలకి చేసింది ఏమి లేదు అని ఈ కార్యక్రమంలో దాదాపు నాలుగు ఎకరాల స్థలంలో పేదలకి ఇండ్ల స్థలాలు పంపిణీ చేసి పేద వర్గాల అభివృద్దే మా లక్ష్యం అని నిరూపించాము అని అన్నారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ ఆనాడు ప్రతి ఊరికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని ఈ రోజు ప్రతి బీద కుటుంబనికి సన్నం బియ్యం పంపిణీ చేసి వారి జీవితాలలో వెలుగులు చూస్తున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మార్వో అనిల్ కుమార్, మండల ఎంపీడీఓ, పంచాయతీ కార్యదర్శి వినోద్ రెడ్డి,మార్కెట్ వైస్ చైర్మన్ కాసాని చంద్రశేఖర్ యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు కృష్ణ నాయక్, ఎ.కె.ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్ కుమార్, మాజీ ఎంపీపీ భగవాన్ నాయక్, సీనియర్ నాయకులు సాగర్ రెడ్డి, వల్లందాస్ వెంకటేశ్వర్లు గౌడ్, కమ్మంపాటి శ్రీను, ప్రభాకర్ రెడ్డి -చంద్రకళ, శాగం రాఘవ రెడ్డి, ముని నాయక్, భాను రెడ్డి, లాలు నాయక్, మన్నెం శ్రీను, తూటిపల్లి లక్ష్మి నారాయణ, ఖమ్మంపాటి యల్లయ్య, పుల్లయ్య, బుచ్చిబాబు, లింగయ్య,చిన్న పాపయ్య, కొత్త నాగేశ్వర్ రావు, వల్లందాస్ సైదులు గౌడ్, చిట్టి, ద్రోనా చారి, లచ్చయ్య, మన్నెం కోటి, ఎస్.కే.ఖలీల్, కొర్రపిడత మల్లయ్య గ్రామ యువత, మహిళ సంఘ ప్రతినిధులు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలు అస్తవ్యస్తంగా మారాయి

చిట్యాల, మేజర్‌న్యూస్ : జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు అస్తవ్యస్తంగా మారాయని నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు. చిట్యాల పట్టణ కేంద్రంలో సోమవారం విలేకరులతో మాట్లాడుతూ ఆయన భూభారతి ఇందిరమ్మ ఇండ్ల లాంటి కార్యక్రమాల పేరుతో అధికారులు రైతులను గాలికి వదిలేసారని విమర్శించారు. కొనుగోలు కేంద్రాల నుంచి లారీల్లో వెళ్ళిన ధాన్యం మిల్లుల వద్ద దిగుమతి కావాలంటే క్వింటాలకు రెండు నుండి మూడు కిలోల ధాన్యాన్ని తరుగు పేరుతో మిల్లర్లు దోచుకుంటున్నారని అన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు నష్టపరిహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆవుల ఐలయ్య యాదవ్, సుంకరి యాదగిరి గౌడ్, కొలను వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# శివాలయంలో స్వటిక లింగానికి పూజలు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో సోమవారం వేకువ జామున సుప్రభాతంతో మొదలై నిత్యారాధనలతోపాటు ప్రత్యేక అర్చనలు చేపట్టారు. ఆర్జిత సేవ రాత్రి ప్రతిష్ట మూర్తులకు ఆరాధన సహస్రనామార్చన నిర్వహించారు. అనుబంధంగా కొనసాగుతున్న మందిరంలో రామలింగేశ్వరుని కొలుస్తూ అభిషేకం అర్చనలు, రుద్రహోమం నిర్వహించారు. పాతగుట్ట ఆలయంలో లక్ష్మీ నరసింహ స్వామిని ఆరాధిస్తూ నిత్య ఆరాధనతో పాటు కళ్యాణోత్సవ పర్వాలు నిర్వహించారు. రాత్రి ఏడు గంటల 30 నిమిషాలకు అర్చన రాత్రి ఎనిమిది గంటల పదిహేను నిమిషాలకు దర్శనాలు ప్రారంభం 9 గంటలకు ఆగింపు అనగా నివేదన తదుపరి ద్వారబంధన.

# వెదిరే బ్రదర్స్‌ని పరామర్శించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని కొంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సీఎం రేవంత్ రెడ్డి దగ్గరి బంధువు వెదిరే మధుసూదన్ రెడ్డి ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న పటాన్ చెరువు ఎమ్మెల్యే గూడెం మైపాల్ రెడ్డి, ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి పున్న కైలాస్ నేతలు సోమవారం కొంపెల్లిలోని వెదిరే బ్రదర్స్ నివాసానికి వెళ్లి వెదిరే మధుసూదన్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వెదిరే బ్రదర్స్ అయిన వెదిరే పూలమ్మ ఫౌండేషన్ ఛైర్మెన్ మేఘారెడ్డి, వెదిరే శ్రీనివాస్ రెడ్డి, వెదిరే విజేందర్ రెడ్డిలను పరామర్శించినారు. మధుసూదన్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించారు.

# హిందూజ వైద్యానికి ఆర్థిక సహాయం అందజేత



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రానికి చెందిన లివర్ ఇన్ఫెక్షన్, కిడ్నీ వ్యాధితో బాధపడుతూ ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో వెంటిలేటర్ పై చికిత్స పొందుతున్న చేరాల హిందూజా కుటుంబానికి సోమవారం పోచంపల్లిలోని ఎస్.ఎస్ వాట్సాప్ గ్రూప్ ద్వారా సేకరించిన 66,570, 101 యూత్ అసోసియేషన్ 20,000 ల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో షరీఫ్, వంగూరి బాలకృష్ణ, వంగూరి క్రాంతికుమార్, పుప్పాల రవి, చేరాల కిరణ్,చేరాల సుధీర్, చేరాల లింగస్వామి, వేముల సుమన్ గౌడ్, చేరాల విక్రమ్ పాల్గొన్నారు.

# ఘనంగా పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పుచ్చలపల్లి సుందరయ్య దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత సిపిఎం వ్యవస్థాపక కార్యదర్శి సమ సమాజ స్థాపన కోసం పరితపించిన మహానేత సమాజమే తన పిల్లలుగా భావించి పార్టీయే నా కుటుంబం అని చాటి చెప్పిన నిస్వార్థ నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య 40 వర్ధంతిని సోమవారం లింగాల గ్రామంలో ఘనంగా నిర్వహించినారు. పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి రణపంగ బుచ్చి రాములు. సీనియర్ నాయకులు షేక్ అబ్బూరు, వ్యవసాయ కార్మికులు దుర్గయ్య, సైదులు, వెంకన్న, గురవయ్య, మధు, బిక్షం గ్రామపంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

**చిట్యాల :** సమ సమాజ నిర్మాణమే జీవిత లక్ష్యంగా, జీవితాంతం కృషి చేసిన మహా



నేత పుచ్చలపల్లి సుందరయ్య అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్యలు అన్నారు. చిట్యాల మండల కేంద్రంలోని స్థానిక సిపిఎం కార్యాలయంలో సోమవారం సిపిఎం ఆధ్వర్యంలో జరిపిన సుందరయ్య వర్ధంతి సభకు వారు హాజరై మాట్లాడారు. ప్రజలే ప్రాణంగా, నిరంతరం అన్ని వర్గాల ప్రజల సమస్యల పరిష్కారం కోసం, సైకిల్ మీదనే చట్టసభలకు వెళ్లిన ప్రజానాయకుడు సుందరయ్య, రేపటి తరానికి ఒక స్ఫూర్తి అని అన్నారు. కూలి పెంపు కోసం, భూ పంపిణీ కోసం తిరుగుబాటు చేసిన అరుణశిఖరం సుందరయ్య జీవితం, నేటి తరానికి ఆదర్శమని చెప్పారు. ముందుగా సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు ఆరూరి శ్రీను, బొబ్బలి సుధాకర్ రెడ్డి, ఐతరాజు యాదయ్య, పంది నరేష్, అక్కెనపల్లి నాగయ్య, బొడ్డు బాబురావు, చొప్పరి మల్లేశం, దేశబోయిన లింగస్వామి, గాదె ఎల్లేష్, నలపరాజు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

**హుజూర్‌నగర్‌రూరల్ :** ఆదర్శనేత పుచ్చలపల్లి సుందరయ్య అని సిసిఎం మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని అమరవరం గ్రామంలో షేక్ ఖాసీం అధ్యక్షతన కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా హుస్సేన్, సిసిఎం నాయకులు సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ సుందరయ్య భూస్వామ్య కుటుంబంలో పుటప్టి కూడా చిన్ననాటి నుండి అంటరానితనం కులవివక్షత అసమానతలను సహి ంచేవారు కాదని, కులవ్యవస్థను మార్చాలన్న ఆయన తల్లిదండ్రులు పెట్టిన సుందర రామిరెడ్డి అనే పేరును కులసూచికగా ఉన్న పేరును సుందరయ్యగా మార్చుకున్న గొప్ప సామాజిక స్పృహ కలిగిన వ్యక్తి అన్నారు. పార్లమెంట్‌కు సైకిల్ మీద వెళ్లిన ఒకే ఒక వ్యక్తి కామ్రేడ్ సుందరయ్య అని, వందల ఎకరాల భూములను పేద ప్రజలకు పంచిన మహోన్నతమైన వ్యక్తి కామ్రేడ్ సుందరయ్య అని ఆయన కొనియాడారు. నేటి సమాజంలో యువత సుందరయ్య జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లాలన్నారు. కార్యక్రమంలో భిక్షం, వెంకటరెడ్డి,తిరపయ్య, వెంకట్, నారాయణ, సీతారాములు, బాలసైదులు, అరవింద్, వెంకటేశ్వర్లు,సీతయ్య,రాములు,బుచ్చయ్య, పున్నయ్య పాల్గొన్నారు.



**నూతనకల్ :** సిపిఎం వ్యవస్థాపక కార్యదర్శి పుచ్చలపల్లి సుందరయ్య 40వ




వర్ధంతిని మండల కేంద్రంలోని తొట్ల మల్లూర్ స్మారక భవనంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిపిఎం మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సమాజ స్థాపన కోసం పరితపించిన మహానేత పుచ్చలపల్లి సుందరయ్య అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బొజ్జ శ్రీనివాస్, బత్తుల జనార్ధన్, కూసు సైదులు, గజ్జల శ్రీనివాస్ రెడ్డి,బాణాల విజయ్ రెడ్డి, పోలేపాక శ్రీనివాస్, ఆడెపు సోమయ్య, పులుసు సుందరయ్య, సురకంటి మల్లారెడ్డి తదితరులు ఉన్నారు.

**మునగాల :** మునగాల మండలం పరిధిలోని కొక్కిరేణి గ్రామంలో సిపిఎం పార్టీ




గ్రామ శాఖ ఆధ్వర్యంలో దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత అమరజీవి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సోమవారం, సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన సిపిఎం శాఖ కార్యదర్శి, మండల కమిటీ సభ్యులు,నందిగామ సైదులు, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, ఉప సర్పంచ్, రావులపెంట వెంకన్న, బ్రహ్మం, పార్టీ సభ్యులు, ములకలపల్లి నాగరాజు, కామల్ల ప్రసాద్, పేర బోయిన నాగలింగం, డివైఎఫ్ఐ గ్రామ నాయకులు మామిడి గురుమూర్తి, యూత్ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

**యాదగిరిగుట్ట :** భారతదేశ కమ్యూనిస్టు నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య 40వ



వర్ధంతిని సోమవారం గుట్టలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బబ్బురి పోశెట్టి, పట్టణ కార్యదర్శి నూకల భాస్కర్ రెడ్డి, సీనియర్ నాయకులు ఎస్.కె.లతీఫ్, బండ్రెడ్డి ఈశ్వర్ రెడ్డి నాయకులు షేక్ ఉస్మాన్ షరీఫ్ కానుగంటి రామచందర్, ఆర్ నర్సయ్య, పేరబోయిన నరసింహ పాల్గొన్నారు.

**నాగారం :** మండల కేంద్రంలో సోమవారం త్యాగశీలి సాయుధ తెలంగాణ పోరాట యోధులు పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి అర్పించి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం, సిపిఎం మండల కార్యదర్శి దేవరకొండ యాదగిరి, మండల కమిటీ సభ్యులు గూడపురి వెంకటేశ్వర్లు, వీణ, లక్ష్మి, నరసమ్మ, ప్రవీణ్, వెంకటయ్య, యాదమ్మ, మల్లయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.



**హుజూర్‌నగర్ రూరల్ :** పీడిత ప్రజల నేత పుచ్చలపల్లి సుందరయ్య అని సిపిఎం



పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి అన్నారు.సోమవారం పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో కామ్రేడ్ పుచ్చలపల్లి సుంద రయ్య 40వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు సిపిఎం నాయకులు సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ భూస్వాముల కుటుంబంలో పుట్టిన సుందరయ్య అణగారిన వర్గాల కోసం చిన్ననాటి నుండే పోరాడిన నేత అన్నారు. ఆనాడే కులవ్యవస్థను గుర్తించి కుల నిర్మూలన జరగాలని దళితవాడలో సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేసి అందరూ సమానమే అని నిరూపించారన్నారు.అందరికి తిండి, బట్ట,ఇల్లు, వైద్యం,విద్య ఉండాలని పార్లమెంట్‌లో,బయట పోరాడిన మహానేత అన్నారు.నేటి ప్రజా ప్రతినిధులకు ఆదర్శంగా నిలిచిన గొప్ప దార్శనికుడు అన్నారు. కార్యక్రమంలో బ్రహ్మం, హుస్సేన్, యోనా,మురళీ, వీరయ్య,సోమయ్య, వెంకటే శ్వర్లు,వీరస్వామి, త్రివేణి, లక్ష్మి, వెంకన్న, వీరబాబు,వేణు,వీరబాబు,వెంకటి, మల్లయ్య, పర్వతాలు, తిరపయ్య, శంభయ్య, వెంకటేష్ నాయక్,అనిల్, శంకర్,నరసయ్య పాల్గొన్నారు.

# పెద్ద డ్రైనేజీ పూడికతీత పనులను పరిశీలించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



మిర్యాలగూడటౌన్,మేజర్‌న్యూస్ః గత మూడు రోజులుగా తహసీల్దార్ కార్యాలయం వెనుక భాగాన పట్టణంలోని నడిబొడ్డున ఉన్న పెద్ద డ్రైనేజీ కాలువ శివారు వరకు ఉన్న పెద్ద డ్రైనేజీ వ్యవస్థను గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో మసిపూడి మారేడు కాయచేసిన అవినీతి వృక్షాలు పెద్ద డ్రైనేజీ కాలువలో బాదం చెట్టులాంటి వృక్షాలు, కాయలు కాసే స్థితికి చేరుకున్నాయి. అంటే ఏవిధంగా అవినీతి జరిగిందో పచ్చని సాక్ష్యాలే సాక్ష్యం. మిర్యాలగూడ నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సూచనలతో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో పది సంవత్సరాలుగా పేరుకపోయిన భారీ వృక్షాలను రాబోయే వర్షకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలకు ఇబ్బంది లేకుండా తొలగించడం జరిగింది. డ్రైనేజీ పూడికతీత పనులను సోమవారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి,మున్సిపల్ కమిషనర్ పరిశీలించారు.

# అక్రమ మట్టి తరలింపు పై జిల్లా కలెక్టర్‌కి ఫిర్యాదు

## – చండూరు ఆర్డీవో

## మునుగోడు తాహసిల్దార్‌లకు ఆదేశాలు జారీ

మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని సోలిపురం గ్రామం చెరువు నుండి ఎలాంటి అనుమతులు లేకుండా ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ పక్కనగల వెంచర్ కి అక్రమంగా మట్టిని తరలించిన వారిపై చర్యలు తీసుకోవాలని సోమవారం మండల కేంద్రానికి చెందిన పందుల సురేష్ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీకి పిర్యాదు చేశారు.పిర్యాదును పరిశీలించిన జిల్లా కలెక్టర్ చండూరు ఆర్డీవో, మునుగోడు తహసిల్దారులతో ఫోన్లో మాట్లాడుతూ వెంచర్ కి సంబంధించిన యజమాన్యంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారనీ ఆయన మీడియాతో మాట్లాడారు. ఇలాంటివి పునరావృతం కాకూడదని హెచ్చరించారనీ తెలిపారు.గత కొన్ని నెలలుగా మండలంలోనీ పలుచోట్ల నుండి అదేవిదంగా సోలిపురం చెరువు నుంచి అక్రమంగా మట్టిని తరలిస్తున్నారని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోలేదని ఫిర్యాదులో పేర్కొనట్లు తెలిపారు. ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ పక్కనగల వెంచర్ లో సుమారు 70 ట్రిప్పులు సుమారు పది లక్షల విలువ చేసే మట్టిని ఏలాంటి అనుమతులు లేకుండా అధికార పార్టీ చెందిన నేతలు కనుసన్నల్లో జరిగిందని ఆరోపిస్తూ ఫిర్యాదు చేశానని తెలిపారు. ఇప్పటికే అక్రమ తవ్వకాలకు పాల్పడిన జెసిబి, టిప్పర్లను పోలీస్ అధికారులు స్టేషన్ కి తరలించడం జరిగిందని, కానీ వెంచర్‌కి సంబంధించిన యాజమాన్యంపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని తక్షణమే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పిర్యాదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

# అభివృద్ధి పనుల పై "అమ్మ" ఎమ్మెల్యే పద్మావతి సమీక్ష

- కోదాడ, చిలుకూరు మండలాలలో కోట్ల రూపాయలతో చేపట్టిన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- మరోపక్క ప్రారంభమైన పనులపై సమీక్షలు
- అభివృద్ధి పనుల్లో నాణ్యతలలోపిస్తే సహించేది లేదని హెచ్చరిక
- గడువులోగా పనులు పూర్తి చేయాలని అధికారులకు, గుత్తేదారులకు ఆదేశాలు



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పద్మావతమ్మ



అభివృద్ధి పనులపై సమీక్ష జరగబోతున్న ఎమ్మెల్యే పద్మావతమ్మ

కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ పట్టణం, కోదాడ మండలం తోపాటు చిలుకూరు మండలంలో చేపట్టిన అభివృద్ధి పనుల పై "అమ్మ"ఎమ్మెల్యే పద్మావతమ్మ సమీక్షలతో పాటు, కోట్లాది రూపాయలతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు సోమవారం శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. 16.85 కోట్లతో చేపట్టిన కోదాడ ఆర్టీసీ బస్టాండ్ ఆధునీకరణకు చేపట్టవలసిన పనుల పై ఎమ్మెల్యే పద్మావతమ్మ అధికారులతో సమీక్ష చేశారు. అదేవిధంగా తెలంగాణ సరిహద్దుల్లోని వాగుపై చేపట్టిన కోదాడ మండలంలోని రెడ్లకుంట లిఫ్ట్ నిర్మాణ పనుల పురోగతిపై ఎమ్మెల్యే పరిశీలన చేసి సెప్టెంబర్ లోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కోదాడ మండలం తొగర్రాయిలో రూ.8 కోట్లతో తొగర్రాయి నుండి చిలుకూరు మండలం శీత్లా తండా వరకు చేపట్టిన ఆర్అండ్‌బి డబుల్ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. అనంతరం కోదాడ మండలం, కుచిపూడిలో 12 కోట్లతో కూచిపూడి నుండి తొగర్రాయి సబ్ స్టేషన్ వరకు చేపట్టిన ఆర్ అండ్ బి డబల్ రోడ్డు కు శంకుస్థాపన చేశారు. అక్కడినుండి కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని బాలాజీ నగర్ తండాలో 2.50 కోట్ల తో నూతనంగా నిర్మించిన 33/11 కెవిఏ విద్యుత్ సబ్ స్టేషన్‌ను ఎమ్మెల్యే పద్మావతమ్మ ప్రారంభోత్సవం చేశారు. అనంతరం చిలుకూరు మండలం, నారాయణపురంలో రూ.20 కోట్లతో నారాయణపురం నుండి బాలాజీ నగర్ వరకు చేపట్టిన ఆర్అండ్‌బి డబుల్ రోడ్డు పనులకు కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరిగిన సమావేశాల్లో ఎమ్మెల్యే పద్మావతి అమ్మ మాట్లాడుతూ అభివృద్ధి పనులలో నాణ్యత లోపాలు లేకుండా పనులు చేయాలని, పనులలో నాణ్యత లోపిస్తే అధికారులదే బాధ్యత అని హెచ్చరించారు. గడువులోగా అభివృద్ధి పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను, గుత్తేదారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమాలలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్యాల పవర్, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వరప్రసాద్ రెడ్డి, మాజీ ఎంపీపీలు, జెడ్పిటిసిలు, సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రస్తుత సింగల్ విండో చైర్మన్లు, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆర్డీవో సూర్యనారాయణ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను పరిశీలిస్తూ అక్కడికక్కడే సంతకాలు పెట్టి అధికారులకు అందజేస్తున్న ఎమ్మెల్యే పద్మావతి

# పచ్చి రొట్టె ఎరువులతో భూమిలో అధిక పోషకాలు

- రైతులకు జనుము జిలుగు విత్తనాలు పంపిణి చేసిన ఏం.ఏ.ఓ



మునుగోడు, మేజర్‌న్యూస్ : పచ్చి రొట్టె ఎరువులతో భూమిలో అధిక పోషకాలు లభిస్తాయని మండల వ్యవసాయ అధికారి ఏస్.పద్మజ రైతులకు సూచించారు. సోమవారం మండలంలోనీ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (కో ఆపరేటివ్ బ్యాంక్) వద్ద పచ్చి రొట్టె ఎరువులైన జనుము, జీలుగా విత్తనాలను రాయితీపై రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పచ్చిరొట్ట వలన వచ్చే లాభాలు రైతులకు వివరించారు. పచ్చి రొట్టె ఎరువులు జనుము, జీలుగా పంటను 30-40 రోజులప్పుడు పూత దశలో నేలలో కలియదున్నాలన్నారు.దీంతో నేలలో పోషకాలు, సేంద్రియ పదార్థం పెంపొందుతాయన్నారు. నేలకు నీటిని నిలిపి ఉంచుకునే శక్తి పెరుగుతుందన్నారు. మొక్కల వేర్లు బాగా వృద్ధి చెంది, నేల అట్టడుగు పొరల నుంచి పోషకాలను సంగ్రహించగలుగుతాయన్నారు. ఒక ఎకరం భూమిలో పచ్చిరొట్ట పంటను కలియదున్నడం వలన ఎకరాకు సిఫారుసు చేసిన యూరియాలో ఒక బ్యాగు యూరియా తగ్గించుకోవచ్చనీ తెలిపారు. జీలుగ, జనుము ఎకరానికి 12-15 కిలోలు, పెసర 8 కిలో ఎకరానికి విత్తుకోవాలన్నారు. పెసర తొలకరి వర్షాలకు విత్తనం చల్లుకొని, కాయలు కోసిన తరువాత, మిగిలిన రొట్టను భూమిలో కలియదున్నుకోవచ్చన్నారు. పచ్చిరొట్ట ఎరువులను పూతదశలో సరైన సమయంలో కలియదున్నినప్పుడు, త్వరగా కుళ్ళి, భూసారం పెరుగుతుందన్నారు. తద్వారా తరువాత వేసే పంటలకు రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించుకోవచ్చు అని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు ఎం. నరసింహ, జి.మౌనిక, పిఏసిఎస్ సీఈవో సుఖేందర్ రైతులు పాల్గొన్నారు.

# వెలిమినేడు పిఏసిఎస్ అధికారుల పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు వినతి



చిట్యాల, మేజర్‌న్యూస్ : వెలిమినేడు పిఏసిఎస్ పరిధిలోని పెద్ద కాపర్తి వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు జరుగుతున్న అన్యాయం గురించి సమగ్ర విచారణ జరపాలని సోమవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్ మాదిగ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓకే రకమైన ధాన్యానికి ఒకరికి 'ఏ', గ్రేడ్ క్వింటాలుకు 2320/-లు, మరొకరికి 'బి' గ్రేడ్ 2300/-లతో పాటు అదనంగా క్వింటాల్ కు 3 కిలోల నుండి 5 కిలోల వరకు తరుగు అధికంగా తీస్తూ వెన్ను వెంటనే రసీదులు రైతులకు ఇవ్వకుండా మోసం చేస్తున్న అధికారుల పై సమగ్ర విచారణ జరిపించి. వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు నష్టపోయిన రైతులను ఆదుకొని సరియైన మద్దతు ధర కల్పించాలని కలెక్టర్‌ను కోరారు.

# భారత రాష్ట్ర సమితి నుండి కాంగ్రెస్‌లోకి చేరిక

- మండవ శ్రీనివాస్ గౌడ్



మునగాల, మేజర్‌న్యూస్ : మునగాల మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన లంజపల్లి సురేష్ భారత రాష్ట్ర సమితి నుంచి కాంగ్రెస్‌లోనికి గ్రామ అధ్యక్షుడు ఈదారావు ఆధ్వర్యంలో, మండల అధ్యక్షులు జైపాల్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరినట్లు, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ శ్రీనివాస్ గౌడ్, సోమవారం ఒక కార్యక్రమంలో తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పథకాలను చూసి ఆకర్షతులై వివిధ పార్టీల నుంచి పెద్ద ఎత్తున త్వరలో చేరికలు ఉంటాయని శ్రీనివాస్ గౌడ్ తెలిపాడు, ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చింతకాయల నాగరాజు, లంజపల్లి శ్రీను, పంది జాను, అంజిబాబు, ఎల్.వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఒక కోటి 32 లక్షల కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ : ఎమ్మార్వో రఘు

హాలియా, మేజర్‌న్యూస్ : అనుముల మండల పరిధిలోని కొత్తపెల్లి రైతు వేదికలో 132 మందికి1. కోటి 32 లక్షలుకళ్యాణ్ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మార్వో రఘు, ఆర్ఐ నవీన్ మిత్ర, అధికారులు మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

